॥ సుందరకాండ పఠనం – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 05.12.2020 ॥

01. పల్లవి : రామభద్ర రఘువీర రవివంశ తిలక నీ ।
నామమే కామధేనువు నమో నమో ॥ ॥ రామభద్ర ॥

02. చరణం : కౌసల్యానంద వర్ధన ఘన దశరథ సుత ।
భాసుర యజ్ఞ రక్షక భరతాగ్రజ ।
రాసికెక్క కోదండ రచన విద్యా గురువ ।
వాసితో సురలు నిను వడి మెచ్చేరయ్యా ॥ ॥ రామభద్ర ॥

03. చరణం : మారీచ సుబాహు మర్దన తాటకాంతక ।
దారుణ వీరశేఖర ధర్మ పాలక ।
కారుణ్య రత్నాకర కాకాసుర వరద ।
సారెకు వేదవిదులు జయవెట్టేరయ్యా ॥ ॥ రామభద్ర ॥

04. చరణం : సీతారమణ రాజశేఖర శిరోమణి ।
భూతలపుటయోధ్యాపుర నిలయా ।
యీతల శ్రీ వేంకటాద్రి నిరవయిన రాఘవా ।
ఘాత నీ ప్రతాపమెల్ల కడు నిండెనయ్యా ॥ ॥ రామభద్ర ॥

\- - -